

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం । 25 । జులై । 2023 । పేజీలు : 6



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**భువనగిరి, జూలై 24 (మనం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పథి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఆమె 31 ఫిర్యాదులను స్వీకరిం చారు.వాటిలో రెవిన్యూ శాఖ 16, జిల్లా పంచాయితీ అధికారి 6, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 2, ఎస్.సి. కార్పోరేషన్ 3, ఎక్సైజ్ శాఖ, విద్యుత్ శాఖ, జిల్లా పరిషత్, చేనేత శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు ఎ.భాస్కరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగలక్ష్మి, కలెక్టరేటు సూరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలి : ఎస్పీ



**సూర్యాపేట జూలై 24 మనం ప్రతినిధి:** పోలీస్ ఉద్యోగం అంటేనే అనునిత్యం సవాళ్లతో కూడిందని, ఆ సవాళ్లను అధిగమించి ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం ఎస్సైల నుంచి సిఐలుగా ప్రమోషన్ పొందిన ఎస్సైలు డానియల్, మహేష్, శివకూమార్, నాగభూషణలు నలుగురిని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రమోషన్ విధి నిర్వాహణలో బాధ్యతలను పెంచుతుందని, ప్రజల, అధికారుల అంచనాలకు అనుగుణంగా ఉద్యోగాన్ని నిర్వర్తించాలని తద్వారా పోలీస్ శాఖకు మంచిపేరు తేవాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు శ్రీనివాస్, రాజేష్, నాగార్జున, రాము, రామచందర్‌గౌడ్, శ్రీనివాసరావు పాల్గోన్నారు.

**పోలీస్ కుటుంబాల సమక్షేమానికి ఎల్లప్పుడు కషి చేస్తాం: ఎస్పీ**

సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తు మృతి చెందిన మధు కుటుంబ సభ్యులకు పోలీస్ చేయూత పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పోలీస్ కుటుంబాల సమక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తామని, కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న నేరుగా తనను కలవచ్చునని భరోసా కల్పించారు. అనంతరం ప్రజ ల సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యలయంలో పోలీస్ గ్రివెన్స్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి 11 పిర్యాధులు అందినట్లు పేర్కోన్నారు. సత్వరమే పిర్యాధులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## పనుల్లో వేగం పెంచాలి : కలెక్టర్



**సూర్యాపేట జూలై 24 మనం ప్రతినిధి:** నూతన కలెక్టరేట్ భవన నిర్మాణపనులలో వేగం పెంచాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం కుడకుడలో నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్‌ను సందర్శించి పలు గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, ఎక్కడ వర్షపు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, కార్యలయం ఆవరణలో మొక్కలను నాటి గ్రీనరి ఎక్కువగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయనతో ఈఈ ఆర్అండ్‌బి యాకూబ్, గుత్తేదారుడు, తదితరులు పాల్గోన్నారు.

**ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: అధనపు కలెక్టర్**

ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని లోకల్ బాడిస్ అధనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... జిల్లా నలుమూలల నుండి ఇక్కడి ప్రజలు వారి సమస్యలతో వస్తుంటారని, వారి నుండి తీసుకునే అర్జీలను స్వీకరించిన సత్వరమే పరిష్కారం చూపాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మొత్తం 59 ధరఖాస్తులను స్వీకరించినట్లు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు రెవెన్యూ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జడ్పీ సిఈఓ సురేష్‌కూమార్, పలు శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



## ఉద్యోగ భద్రతలేని గెస్ట్ లెక్చరర్లు

**సూర్యాపేట టౌన్ జూలై 24 మనం న్యూస్:** గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత లేదని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, పివైఎల్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు నాగయ్య, రవిలు అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యలయంలో గ్రీవెన్స్‌డే సందర్భంగా లోకల్ బాడీ అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాటాడుతూ..... రాష్ట్ర వ్యాప్తంగా 405 మంది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1654 మంది గెస్ట్ లెక్చరర్లుగా విధులు నిర్వహిస్తున్నారని, వీరంతా నిబంధనల ప్రకారం, పీజీలో మెరిట్ తో పాటు ఇంటర్వ్యూలను ఎదుర్కోని, త్రీమెన్ కమిటీ ద్వారా నియమించబడ్డారని, పది సంవత్సరాలుగా విదాబోధనలను అందిస్తున్న వీరిని తొలగించడం అన్యాయమన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా వీరికి ఉద్యోగ భద్రత కల్పిసామని, వేతనాన్ని పెంచుతామని హామి ఇచ్చారని పేర్కోన్నారు. జీవో 1145 ప్రకారం వీరందరని కొనసాగించాలని కొరారు. ఈ కార్యక్రమంలో ప్రగతశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, యువజన సంఘం, జిల్లా కోశాధికారి రవి, సహాయ కార్యదర్శి వీరబోయిన రమేష్ తదితరులు పాల్గోన్నారు.



## గిరిజన గురుకుల పాఠశాలలో
## విద్యార్థినీలకు అస్వస్థత.. వాంతులు, విరేచనాలు

**- విద్యార్థుల పట్ల నిర్లక్ష్యధోరణిలో పాఠశాల ప్రిన్సిపల్**

**తుంగతుర్తి, జూలై24(మనం న్యూస్):** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలోని విద్యార్థినీలకు సోమవారం అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో భాదపడుతున్న విద్యార్థినిలను పాఠశాలలో ఏఎన్ఏం లేకపోవడంతో ఒక టీచర్ సాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. ఈమేరకు డాక్టర్ మమత విద్యార్థులను పరిశీలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఈసందర్బంగా విద్యార్థినీలు మాట్లాడుతూ తమకు రెండు రోజులుగా కడుపులో నోప్పి, జ్వరం, విరోచనాలతో బాధపడుతున్నామని తగ్గకపోవడంతో ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. డాక్టర్ మమత మాట్లాడుతూ పాఠశాలకు చెందిన సుమారు 15మంది విద్యార్థినీలు జ్వరం, విరోచనాలకు గురైనట్లు నీళ్ల, ఆహారం వల్ల అస్వస్థతకు గురైనట్లు పేర్కొన్నారు. పిల్లలకు సరైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. కనీసం రెండు రోజులుగా అస్వస్థత గురవుతుంటే పాఠశాలకు చెందిన ప్రిన్సిపల్ పట్టించుకో వడం లేదని తమ తల్లిదండ్రులకు సమాచారం కూడా ఇవ్వలేదని విద్యార్థినీలు వాపోయారు. ఇప్పటికైనా ప్రిన్సిపల్ నిర్లక్ష్య దోరణి వీడి పిల్లలకు నాణ్యమైన భోజ నంతో పాటు మినరల్ వాటర్‌ను అందించాలని గురుకుల పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. పేద గిరిజన విద్యార్థినిల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాల న్నారు.



# ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు





**హుజూర్‌నగర్/పాలకీడు,జూలై24,మనంన్యూస్:** రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రపధాన ఉంచేందుకు మంత్రి కేటీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఐటీ రంగంలో హైదరాబాదుకు పెట్టు బడులు రావటంలో మంత్రి కేటీఆర్ కృషి మరవలేమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు అట్లూరి హరిబాబు, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, కేఎల్ఎన్‌రావు, ములకలపల్లి రాంగోపి, చిలకబత్తిని సౌజన్యధనుంజయ, గుండా ఫణికుమారి, అమరబోయిన గంగరాజు, పట్టణ మహిళ కమిటీ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరాంరెడ్డి, ముఖ్యనాయకులు, వార్డుఇంఛార్జ్‌లు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాలకీడులో....** మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఎర్రడ్ల సత్యనారాయణరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండని వైద్యుడు



**తిరుమలగిరి జూలై 24 మనం న్యూస్:** మండల కేంద్రంలోని పశువైద్యశాలలో వైద్యుడు అందుబాటులో ఉండటంలేదని, ఎప్పుడు చూసిన తాళం వేసి ఉంటుందని, ఎప్పుడైన ఒకసారి తీస్తే వైద్యశాలలో పశువులకు సంబంధించిన మాత్రలు లేవని చెబుతుంటారని, ఈ విషయమై పలుమార్లు తెలియజేసిన ఫలితంలేకుండాపోయిందని, వైద్యుడు సరిగా అందుబాటులో లేకపోవడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు వైద్యుడిపై చర్యలు తీసుకుని ప్రతిరోజు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాడి రైతులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కొరారు. సోమవారం కార్యాలయానికి తాళం వేసి ఉండటంతో, తక్షణమే చర్యలు తీసుకోకపోతే రైతులను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**జాజిరెడ్డిగూడెం, జూలై24(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో సోమవారం అర్వపల్లిలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్య యాదవ్‌లు భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలింగయ్య, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, పొట్టేపాక సైదులు, రవీందర్, ప్రభాకర్, వియ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**.....వెంకటేశ్వరనగర్(మాల్) మాజీ మున్సిపాల్ ఛైర్మన్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో సంబురాలు**



**చింతపల్లి జూలై 24(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)లో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మాజీ మున్సిపాల్ ఛైర్మన్ వద్యే దేవేందర్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో బస్టాండ్‌సమీపంలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కోసి సోమవారం సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారి సమీపంలో బాణసంచా పేల్చి వృద్ధులకు, కార్యకర్తలకు మిఠాయి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాశగోని యాదయ్య, యువజన జిల్లా నాయకులు అంకంశ్రీనివాస్, పాలకూర్ల కృష్ణయ్యగౌడ్, బాదేపల్లి వెంకటయ్య, బొడ్డు లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం :ఎంపీపీ




**జాజిరెడ్డిగూడెం, జూలై24(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్ అన్నారు. సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. సంక్షేమ పథకాలు,హరితహారం, సీజనల్ వ్యాధులపై సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళాబృందంచే కళా ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, పంచాయతీ కార్యదర్శి ఏనుగు రవీందర్‌రెడ్డి, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, వంటెపాక ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల టీయూడబ్ల్యుజే–143 యూనియన్ కమిటీ ఎన్నిక



**నేరేడుచర్ల,జూలై24,మనంన్యూస్:** నేరేడుచర్ల టీయూడబ్ల్యుజే–143 జర్నలిస్టుల యూనియన్ నూతన కమిటీని సోమవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా పొరుపల్లి సుధీర్, గౌరవ అధ్యక్షులుగా మానుకొండ రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యారవ సురేష్, కోశాధికారిగా దేవులపల్లి శంకరాచారి, ఉపాధ్యక్షులు రావిరాల యుగేందర్, బెల్లంకొండ శ్యాంసుందర్‌రెడ్డి, సతీష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగలవంచు శ్రీనివాస్‌రావు, నందిపాటి గుర్వయ్య, సహాయ కార్యదర్శిలుగా కొప్పు రామకృష్ణ, పిల్లలమర్రి పుల్లయ్య, కార్యవర్గసభ్యులు నందిపాటి ఇందూజ, అంతటి జానకిరాములు, చింతల శ్రీకాంత్, గుంజా సురేష్, కొనతం అనిల్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా నియోజకవర్గ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మానుకొండ రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, నియోజకవర్గ ఉపాధ్యక్షులు నాగరాజు, సుంకరి కాంత్రికుమార్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కామళ్ళ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**హుజూర్‌నగర్,జూలై24,మనంన్యూస్:** మండల గ్రామ రెవెన్యూ సహాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరిష్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నిజాం కాలం నుండి బానిస బతుకులుగా వస్తున్నటువంటి గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ ప్రకటించి మా జీవితాల్లో వెలుగులు నింపినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి గ్రామసహాయ కులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పట్టబంగ వీరబాబు, పేర్ల చెన్నయ్య, రాంబాబు, సతీష్, శ్రీనివాస్, సునీల్‌లు పాల్గొన్నారు.

## వేముల భద్రమ్మ మృతికి పలువురు నివాళులు



**జాజిరెడ్డిగూడెం, జూలై24 (మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలంలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేముల గణేష్ తల్లి వేముల భద్రమ్మ ఆనారోగ్య కారణంగా మృతి చెందటంతో వారి పార్థివా దేహానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మ, రామలింగయ్య, , దుబ్బాక యల్లంరాజు, నిద్ర సంపత్, లింగామూర్తి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి చేరిన అనిల్ కుమార్ రెడ్డి

**– సీఎం కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన కుంభం...**
**– అయోమయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...**






**భువనగిరి ప్రతినిధి, జూలై 24 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహిస్తూ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలను చేశారు. సోమవారం స్థానిక వివేరా హెూటల్ లో భువనగిరి నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి నాలుగు మండలాల నుండి భారీ సంఖ్యలో ఆయన అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుంభం నాయకత్వం వర్ధిల్లాలి జై కుంభం జై జై కుంభం అంటూ నినాదాలు చేసుకుంటూ హెూరెత్తించారు.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2018 నుండి సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ పార్టీకి కార్యకర్తలకు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలను నిర్వహించి పార్టీ బలోపేతానికి నా శక్తిని ధారపోశానని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోకాంగ్రెస్ పార్టీ గెలుపొందే దిశలో వెళుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీలో పెద్ద నాయకులని చెప్పుకుంటున్న భువనగిరి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీకి సమాంతరంగా గ్రూపు రాజకీయాలతో పార్టీలో పోగా పెట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దల అనేవారు పార్టీ సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలి తప్ప ఉన్న పార్టీలోనే గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. భువనగిరి నియోజకవర్గం తో పాటు పార్లమెంటు స్థాయిలో ఉన్న ఏడు నియోజకవర్గంలో ముగ్గురు నాయకులు ఆరు గ్రూపులుగా తయారు చేస్తున్నారని ఆరోపించారు.కోమటిరెడ్డి కుటుంబంలో అన్నకు తమ్ముడికి కుటుంబ సభ్యులకు నిరంతరం పదవులు కావాలని ఓటమి చెందితే పార్టీలో వెంటనే ఎమ్మెల్సీ పదవులు ఇవ్వాలని ఓకే కుటుంబం రాజకీయ లబ్ధి పొందుతుంది తప్ప నాలాంటి కష్టపడి పనిచేసే నాయకులకు అణిచివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ నినాదంతో గ్రూప్ రాజకీయాలు చేస్తున్నారని భువనగిరి నియోజకవర్గం లో భువనగిరి నియోజకవర్గంలో బీసీలకు టికెట్ ఇచ్చినట్లయితే సంతోషించే వానిలో నేను మొదటి వ్యక్తిని అన్నారు. నేను బీసీల మధ్యనే ఉంటూ బీసీల మధ్యనే పెరిగిన వ్యక్తిని నా చుట్టూ ఉన్న బీసీలు అంటే నాకు ఎంతో గౌరవం అని అన్నారు. బీసీ టికెట్ ఆశించడంలో తప్పు లేదని పార్టీలో ఉంటూ పదవులు అడగాలని పార్టీ లైను దాటి గ్రూపు రాజకీయాలు చేయడంతో పార్టీ క్యాడర్లో ఆందోళనకు ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. బ ౦ వ న గ ి ర ి నియోజకవర్గంలో జరుగుతున్న గ్రూప్ ౦ా జ క ీ య ా ల ప రి ష్క రి ం చా ల ని అధిష్టానానికి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి తెలిపిన పట్టించుకోలేదని అన్నారు. నల్లగొండలో ఓటమిపాలు చెందితే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా కోమటి వెంకటరెడ్డి పోటీ చేశారని, డిసిసి అధ్యక్షుడిగా ముందుండి బాధ్యతలను పూర్తిగా తీసుకొని ఎంతో కష్టపడి గెలిపించామని గుర్తు చేశారు. భువనగిరిలో నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించిన ఎంపీ ఎవరికి సమాచారము ఇవ్వడని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేను కార్యకర్తలు నాయకుల అండదండలతో ఉంటూ పార్టీలో ప్రజలకు చేసిన సేవలు వర్క్ రిపోర్ట్ ప్రజల వద్ద ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలకు విసుగు చెందిన కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి తాను బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నడని అనిల్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి , ప్రభుత్వ విప్ గొంగిడి సునీత , జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొనగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇబ్బంది పెడుతున్నారని అనీల్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాసేవే లక్ష్యంతో వ్యక్తిగత పనులున్నా చాలా ఏండ్లుగా కాంగ్రెస్ కేడర్ కాపాడుకుంటూ వస్తున్నానని తెలిపారు. పార్టీ కోసం పాటుపడే తనను , కార్యకర్తలను ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గ్రూప్ రాజకీయాలు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. తనకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించడం. కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేస్తున్నారని విమర్శించారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గ్రూప్ రాజకీయాల గురించి చర్చించడానికే ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అందరి అభిప్రాయాలు తీసుకుంటున్నామని కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెప్పారు.

## నాలుగు శాతం రెడ్లకు ఆరు మంత్రి పదవులు..!

**– 10 మంది మాదిగ ఎమ్మెల్యేలు ఉంటే ఒక్కరికీ మినిస్టర్ ఇవ్వలే..!**
**– ఏబీసీడీ వర్గీకరణ సాధించేవరకు పోరాటం**
**– ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**




**మిర్యాలగూడ జులై 24(మనం న్యూస్) :**కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు కావడం లేదని బడుగు, బలహీన వర్గాలు రాజ్యాధికారానికి మరింత దూరమయ్యారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం రాత్రి నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహావిష్కరణ వేడుకకు రాష్ట్ర రైతు ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి హాజరయ్యారు. సబ్బండ వర్గాలు రాష్ట్ర సాధనలో ఉద్యమిస్తే ప్రాణ త్యాగం చేస్తే వచ్చిన తెలంగాణలో ఎవరు పాలకులుగా ఎవరు బానిసలుగా మారారో అర్థం చేసుకోవాల్సిన అవసరముందన్నారు. సీఎం కేసీఆర్ రెండు శాతం లేని వెలమల్లో నలుగురికి మంత్రులు, 4 శాతం ఉన్న రెడ్లకు ఆరుగురు మినిస్టర్లు ఇచ్చారని 10 మంది మాదిగ ఎమ్మెల్యేలు ఉంటే ఏ ఒక్కరికి మినిస్టర్ ఇవ్వలేదన్నారు. బీసీలకు సైతం అన్యాయం జరుగుతుందన్నారు. ఏబీసీడి వర్గీకరణ సాధించే వరకు పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమములో ప్రొఫెసర్ డా: సి.ఖాసిం,విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు ,అంబెద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు మంద శివ ,సర్పంచ్ గజ్జెల జయమ్మ కోటిరెడ్డి ,ఉప సర్పంచ్ కందుల సైదులు కొమ్ము శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కిరణ్ కుమార్ ,వుబ్బపల్లి శంకర్ ,కందుల కిరణ్ ,కూరాకుల పాపులు ,మంద సైదులు ,ఆదిమల్ల నాగేష్ ,రేడపాంగ రమేష్ ,గురవయ్య ,సతీష్ ,నాగయ్య ,సుమన్ ,చంద్రయ్య యాదవ్ ,షైక్ సైదులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు నూతన ఎస్ఇ గా పదవి బాధ్యతలు..



**నాగార్జునసాగర్ జులై 24 మనం న్యూస్:**నాగార్జునసాగర్ ప్రాజెక్టు నూతన ఎస్ ఈ గా నాగేశ్వరరావు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు గతంలో పనిచేసిన ధర్మానాయక్ చీఫ్ ఇంజనీర్ గా పదోన్నతి పొంది హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. అతని స్థానంలో నాగేశ్వరావు సూర్యాపేట నుంచి ఎస్ ఈ గా బదిలీపై నాగార్జునసాగర్ వచ్చారు. నూతన ఎస్ ఇ కిసాగర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జునరావు, మిర్యాలగూడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సాదర ఆహ్వానం తో అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. లోపభూయిష్ట స్పిల్ వే పనులను చక్కదిద్దెన నూతన బాధ్యతలు స్వీకరించిన నాగార్జునసాగర్ డ్యాం ఎస్సీ నాగేశ్వరరావు స్పిల్ వే పనులు నాణ్యత రహితంగా 20 ఫీట్ల గుంతలను పూర్తి కాంక్రీట్తో నింపకుండా పైపై పనులు చేసిన సరి చేస్తున్న కాంట్రాక్ట్ పనులను నాణ్యతగా చేయించడంలో బాధ్యత తీసుకుంటారని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## –ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర

**–పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షులు రజియోద్దీన్**



**నల్గొండ –జూలై 24 (మనం న్యూస్):** ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రజీయుద్దీన్, పార్టీ నాయకులు పట్టణంలోని 43 వార్డులో పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలపై వెల్లువలా వినతులు అందజేశారని తెలిపారు. వార్డు ప్రెసిడెంట్ సయ్యద్ అమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మొయిన్, కోశాధికారి గౌస్ మహ్మద్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ మాలిక్, నుస్రత్ ఖాన్, మహ్మద్ సమీ, మహ్మద్ సిరాజుద్దీన్, ఫయ్యా, వసీం అహ్మద్, జావీద్, జావీద్, మౌలానా బిలాల్, ఇషాక్, కైసర్ పాషా, రషీద్, సిద్దిక్, రఫీ పాల్గొన్నారుఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ సయ్యద్ అమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మొయిన్ సాబ్, కోశాధికారి జనాబ్ గౌస్ మహ్మద్ సాబ్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ మాలిక్ సాబ్, నుస్రత్ ఖాన్ సాబ్, మహ్మద్ సమీ సాబ్, మహ్మద్ సిరాజుద్దీన్ సాబ్, ఫయ్యా భాయ్, వసీం అహ్మద్, సో జావీద్ భాయిస్, సో జావీద్ భాయిస్, లో, మౌలానా బిలాల్ సబ్, ఇషాక్ సాబ్, కైసర్ పాషా సాబ్, రషీద్ భాయ్, సిద్దిక్ భాయ్, రఫీ భాయ్, వఫైరా షామిల్ ది.

## మైనార్టీ సంక్షేమ శాఖలో అవినీతి శివతాండవం ఆడుతుంది

**నల్గొండ–జులై 24( మనం న్యూస్ ) :**

భారత చట్టాన్ని తప్పు పట్టిస్తూ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కొరుతు జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు గారు కలెక్టర్ గారిని కోరుతూ . జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ యందు అవినీతికి పాల్పడుతున్నారు . అని మాకు పొరుగు సేవలలో నియామకాలు మరియు మైనార్టీ ప్రభుత్వ పథకాలలో అవినీతి జరుగుతుందని సమాచారం తెలియడంతో పూర్తివివరాల కోసం తేదీ : 08/05/2023 రోజున సమాచారం కోరినాము . మేము కోరినటువంటి సమాచారానికి బదులుగా రిజిస్టర్ పోస్టు ద్వారా రోజున మైనారిటీ సంక్షేమ శాఖ నుండి లేఖ సంఖ్య 19 ద్వారా లేక వచ్చినది కానీ అసంపూర్తి సమాచారం ఉన్నప్పటికీ అక్కడ నిర్లక్ష్యంతో వ్యవహరించినటువంటి విషయం గమనించినాము 14 వ తేదీనీ వేయవలసిన తేదీని పది రోజుల ముందుగా 24 వ తేది నీ వేస్తూ నిర్లక్ష్యం వ్యవహరించినటువంటి విషయాన్ని గమనించినము , దేశచట్టాలపై నిర్లక్ష్యం వహించిన జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా వ్యవహరించిన శ్రీ జి . బాలకృష్ణగారిపై మరియు మహమ్మద్ రియాజ్ సీనియర్ అసిస్టెంట్ ఒప్పంద ఉద్యోగి గార్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అక్కడ జరిగినటువంటి అవినీతిపై విచారణ జరిపించి అన్యాయాన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని మరియు ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాం .

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## – సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు

**భూదాన్ పోచంపల్లి,జూలై24(మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పోచంపల్లి పట్టణ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు కొన్ని సంవత్సరాలుగా 100 రూపాయల వేతనం నుండి కష్టపడుతూ గ్రామాలలో సేవలందిస్తూ గ్రామాన్ని అందచిందంగా కీలక పాత్ర పోషిస్తూ గ్రామాన్ని నిత్యం శుభ్రపరుస్తూ ఇంటింటికి నీటినందిస్తూ గ్రామంలో ఎలాంటి అపరిశుభ్రంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటూ రోజు గ్రామంలో పనిచేస్తూ కాలం గడుపుతూ వచ్చారు కానీ వారి బ్రతుకులు మాత్రం ప్రభుత్వ మారినా గ్రామపంచాయతీ కార్మికులు బతుకులు మాత్రం మారలేదు అనేక పోరాటాల ద్వారా కొంత వేతనం పెరిగిన కార్మికుల కుటుంబాలు గడిచే పరిస్థితి లేదు చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని లాగుతూ గ్రామంలో అనేక సేవలు అందిస్తున్నారని అలాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వకుండా వారితోటి ఎట్టి చాకిరి చేయిస్తున్నారని అన్నారు ఈ రోజులలో అనేక రకాల వస్తువుల ధరలు పెరిగాయని వంట చేసుకునే సామాగ్రి ధరలు పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటాయని దాని ద్వారా చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతూ సేవలందిస్తున్నారు. కానీ వీరి పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ ఎలాంటి కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 11వ పి ఆర్ సి నిర్ణయించిన మినిమం బేసిక్ 19 వేల రూపాయలను వేతనంగా చెల్లించి జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి కేటగిరీల వారీగా వేతనాలను 15 వేల ఆరు వందలు 19,500 నిర్ణయించాలని ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి ప్రభుత్వమే 10 లక్షల నష్టపరిహారాన్ని ఇవ్వాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికుల అందరికీ ఈఎస్ఐ పిఎఫ్ ప్రమాద బీమా గ్రాట్యూటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆదివారం పండుగ సెలవులు జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలు చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి సమ్మెలోకి దిగుతున్నట్లు వారు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేకుంటే కార్మికుల హక్కులను సాధించుకునేంతవరకు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగుతుందని వారు అన్నారు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న రాస్తారోకో కార్యక్రమానికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపి సిపిఎం మండల కార్యదర్శి వారికి సభ్యులు కోట రామచంద్ర రెడ్డి ప్రసాదం విష్ణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలజీవోలను విడుదల చేయకుండా కాలం నిలదీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ అయినా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్మికులకు అండగా ఉండి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు చాన్ పాషా, లింగస్వామి, ఉపేందర్, బాబు ,శారద. శంకర్ స్వామి పద్మ. నరసింహ, రాణి, శైలజ, యాదమ్మ, రామచంద్రం, నరేష్ ,లాక్ష్మమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.



## వలిగొండలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**వలిగొండ, జూలై 24(మనం న్యూస్):** ఐటి శాఖ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు మొగుళ్ళ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ సురుగంటి వెంకటరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మావిళ్ళ రత్నయ్య, పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మద్దెల మంజుల, మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, నాయకులు గూడూరు శివశాంత్ రెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, డేగల పాండరి ఐటిపాముల సత్యనారాయణ, మాద శంకర్ గౌడ్, కల్లెం మారయ్య, పలుసం రాజు, పోలేపాక బిక్షపతి, ఎమ్మె లక్ష్మయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీ లో ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చండూరు– జూలై 24 (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర మున్సిపల ఐటి శాఖ మంత్రి తారక రామారావు జన్మదినం సందర్భంగా చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు భూతరాజు దశరథ అధ్వర్యంలో స్థానిక చండూరు సెంటర్ లో కేటీఆర్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు మునిసిపాలిటీ మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, వివిధ వార్డు అధ్యక్షులు చండూరు మండల నాయకులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**వేములపల్లి జూలై 24 ( మనం న్యూస్):**



రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మండల కేంద్రంలోని అద్దంకి– నార్కట్పల్లి రహదారిపై చోటుచేసుకుంది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం ఏడు కోటల తండాకు చెందిన ధీరావత్ సూర్య సాయంత్రం నాలుగు గంటల సమయంలోతన ఇంటి వద్ద నుంచి ద్విచక్ర వాహనంపై హైదరాబాదుకు బయలుదేరాడు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువ వంతెన మీదికి చేరుకోగా అదే సమయంలో హైదరాబాదు వైపువెళుతున్న లారీ వెనుక నుంచి వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన సూర్యను అంబులెన్స్ లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించినట్లు ఏఎస్ఐ వి నర్సింగరావు పేర్కొన్నారు. బాధితుడి తండ్రి పాండు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

## టీ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గా దామరోజు సత్యనారాయణచారి పట్టణ అధ్యక్షులుగా గాలిబ్



**మోత్కూర్, జూలై 24 (మనం న్యూస్) :** తెలుగు దేశం పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచ్చార్జ్ ఆకారపు రమేష్ అధ్వర్యంలో సోమవారం మోత్కూరు మండల పార్టీ ఎన్నిక నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులుగా దామరోజు సత్యనారాయణ చారి, ఉపాధ్యక్షులుగా గొడిశల శ్రీను గౌడ్, ప్రధానకార్యదర్శి మహేశ్వరం వెంకటేశ్వర్లు, కార్యదర్శులు మెంట ఎల్లేష్, కోశాధికారిగా కుక్కల యాదగిరి, ప్రచార కమిటీ భూస్పకా భుపాల్, ఎన్నికయ్యారు టౌన్ అధ్యక్షులు మామ్మద్ గాలిబ్, ఉపాధ్యక్షులు బయ్యాని జనార్ధన్, ప్రధానకార్యదర్శి సూదగని ఆంజనేయులు, ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ప్రధానకార్యదర్శి సూదాగని పాండు, వర్రే లింగయ్య, నాగారం మండల పార్టీ అధ్యక్షులు పులుసు శేకర్, బీరు మల్లయ్య, పలువురు కార్యక్రమలో తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**భువనగిరి, జూలై 24 (మనం న్యూస్) :** భువనగిరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మున్సిపల్ మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పట్టణ పార్టీ మరియు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యాలయ ఆవరణ ప్రాంతంలో మొక్కలు నాటడం జరిగింది. మరియు బాగాయత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ ను మన ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి చెరువు కట్ట సుందరీకరణకు మరియు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు రోడ్డు వెడల్పుకు మరియు అన్ని వార్డుల డెవలప్మెంట్ కు అడగగానే కోట్ల రూపాయలను ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ కేసీఆర్ మరియు కేటీఆర్ నాయకత్వంలో మూడోసారి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, ఎంపీపీ నిర్మల వెంకట స్వామి, జడ్పిటిసి బీర్ మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీముద్దీన్, జిట్ట వేణుగోపాల్ రెడ్డి, వెంకట్ నాయక్, దొడ్డికాడి భగత్, నాయకులు ఇట్టబోయిన గోపాల్, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, సురపల్లి రమేష్, కుశంగల రాజు, గంటపాక జంగయ్య, తుమ్మల పాండు, నాయిని పూర్ణ, మహిళా నాయకులు సిద్దుల పద్మ, రత్నపురం పద్మ, మరియు నాయకులు వెల్దుర్తి రఘునందన్, తాడూరు బిక్షపతి, కాలేరు లక్ష్మణ్, ఇస్మాయిల్, సుభాష్, నాగు, సూరజ్, ఇండ్ల శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.



## గిఫ్ట్ ఆఫ్ స్మాల్ కార్యక్రమంలో బాగంగా గొల్లపల్లి అఖిల్ మరియు సిద్దు అధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కోదాడ జులై 24 మనం న్యూస్:** యువనేత,తెలంగాణ భవిష్యత్తు,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కొమర బండ లో టిఆర్ఎస్వి టౌన్ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అఖిల్ ఉపాధ్యక్షులు సిద్దు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు మరియు పెన్సిల్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినా.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ నాయకులు మామిడి రామారావు నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని,ఎందరో యువకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన కేటీఆర్ స్ఫూర్తితో యువకులు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మామిడి రామారావు కోరారు.ఈకార్యక్రమంలో దేవపంగు దనమూర్తి,హెడ్ మాస్టర్ రామారావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,వెంకటేష్,రెడ్డి బోయిన గోపి,గొల్లపల్లి అఖిల్,సిద్దు,చరణ్,చారి,దాసరి అఖిల్,భాను, గోపి,సతీష్,రవి,సాయి, అసిఫ్,అన్వేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మునుగోడులో ఘనంగా కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు



**మునుగోడు జులై 24 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కెజేఅర్ ఫౌండేషన్ క్రీడా కిట్లు అందజేశారు ఈ కార్యక్రమములో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ గుర్రాల పరమేష్ బొడ్డు నాగరాజు గౌడ్ పోలగొని సైదులు గౌడ్ రావిరాల కుమారస్వామి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఈద శరత్ బాబు బండారు వెంకన్న పెరుమాల్ల ప్రణయ్ కుమార్ నకిరేకంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన దైద రవీందర్



**కట్టంగూర్,జూల్కై 24,(మనం న్యూస్):**

కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామ పేద కుటుంబానికి చెందిన సింగారపు కవిత ముదిరాజ్ మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి,దహణసంసంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్. ఈ కార్యక్రమంలో కట్టంగూరు మండల కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య గౌడ్,కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్,మాజీ సింవిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి,సింగారపు లింగయ్య, ఉపేందర్,గోగికార్, చంద్రశేఖర్,యాదగిరి,పెద్ది శ్రీకాంత్,గిరి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని బిజెపి ఆధ్వర్యంలో ధర్నా



**భువనగిరి, జూలై 24 (మనం న్యూస్):**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని బిజెపి అధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నాడని, కాళేశ్వరం, మిషన్ కాకతీయ వంటి పథకాలలో కమిషన్లు వస్తే అమలు చేశారని, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత, గిరిజనుల కోసం మూడెకరాల భూమి, కేజీ టూ పీజీ ఉచిత విద్య వంటి పథకాలలో కమిషన్లు లేవు కాబట్టి వాటిని అమలు చేయలేదని, దళిత బందు ఆశ చూపి దళితులను మోసం చేస్తున్నాడని, రాష్ట్రంలో 23లక్షల పేద, మధ్యతరగతి వాళ్లకు సొంత ఇళ్లు లేక అవస్థలు పడుతుంటే, ముఖ్యమంత్రి కెసిఆర్ మాత్రం 70 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను కట్టించి, 30వేల ఇండ్లు మాత్రమే పంపిణీ చేసి గొప్పలు చెప్పుకుంటున్నాడని, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నియోజక వర్గ ప్రజల అభివృద్ధి కోసం కాకుండా బస్వా పూర్ ప్రాజెక్ట్ లో ముంపుగ్రామాల ప్రజలను మోసం చేశారని, ట్రిబుల్ ఆర్ భూబాధితులకు అలైన్ మెంట్ మార్పించకుండా అన్యాయం చేశారని, దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దాదాపు 3కోట్ల ఇండ్లు పంపిణీ చేశారని, రాబోయే కాలంలో కిషన్ రెడ్డి నాయకత్వములో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి కుటుంబాల సొంత ఇళ్లు కలను నెరవెరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు నర్ల నర్సింగరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, దాసరి మల్లేష్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, సూదగాని హరిశంకర్ గౌడ్, పోతం శెట్టి రవీందర్, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, మైనారిటీ రాష్ట్ర నాయకులు మహమూద్ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు సుర్వి లావణ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దుర్గా పతి లక్ష్మీ నారాయణ, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగుస్వామి, అసెంబ్లీ కన్వీనర్లు చిక్క క్రిష్ణ, చిరిగే శ్రీనివాస్, భువనగిరి పట్టణ అధ్యక్షుడు పాదరాజు ఉమాశంకర్, మండల అధ్యక్షులు నల్లమాస శేఖర్ గౌడ్, సుర కంటి జంగారెడ్డి, చొక్క రెడ్డి, సుధాకర్ గౌడ్ , సత్యం, దుసరి రాఘవేందర్, తడిసిన మల్లారెడ్డి, జహంగీర్, ఎంపిటిసి పకిర్ రాజేందర్ రెడ్డి, పంచెద్దుల బలరాం, మహిళా నాయకులు దొంత సుమిత్ర, వైజయంతి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## పార్ధివదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నోముల భగత్

**త్రిపురారం, జూలై 24 మనం న్యూస్:** త్రిపురారం మండలం, పెద్దదేవలపల్లి గ్రామానికి చెందిన షేక్ అస్గర్ గుండెపోటుతో మరణించడంతో పార్ధివదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన లి నా గా ర్జు న సా గ ర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్‌లి ఈ కార్యక్రమంలో లినిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలి , మండల పార్టీ అధ్యక్షులు బహునూతల నరేందర్,పాక్స్ వైస్ చైర్మన్ గుండె బోయిన వెంకన్న,ఎంపీటీసీ అంబటి రాము, మాజీ ఎంపీపీ దూళిపాలా రామచంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ దైద రవి,గుండెబోయిన కోటేష్, నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ గా పందిరి అశోక్



**మాడుగుల పల్లి జూలై 24 (మనం న్యూస్) :**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ గా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన పందిరి అశోక్ ను నియమించారు. సోమవారం నల్గొండ పట్టణంలోని ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆదిమల్ల శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ను మరింత బలపరిచేందుకు మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లికి చెందిన పందిరి అశోక్ ను కన్వీనర్ గా నియమించడం జరిగిందని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు పార్టీ చేపట్టే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. గ్రామాలలో మండల కమిటీ అధ్యక్షులను కలుపుకొని పోతూ గ్రామ కమిటీలు వేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని ఇంటింటికి తీసుకెళ్తూ అందరం పార్టీ కోసం పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఆ దిశగా పార్టీ శ్రేణులంతా ఐక్యతగా పనిచేస్తూ ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి జహంగీర్, మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు సలీం, స్టేట్ కౌన్సిల్ నెంబర్ నూకపంగా నాగయ్య, బీసీ యువ నాయకుడు పుట్ట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి జన్మదిన వేడకలు



**పెద్ద అడిశర్లపల్లి జులై 24(మనం న్యూస్) :** సోమవారం పి.ఏ.పల్లి మండల కేంద్రములో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా పి.ఏ.పల్లి లో కేక్ కట్ చేశారు.అనంతరం కమ్యూనిటీ హాల్ వద్ద మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ఐటీ కి బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న కేటీఆర్ గారి చిరకాలం ప్రజాసేవలో సేవ కొనసాగాంచాలి అని పి.ఏ. పల్లి ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి అన్నారు.ప్రజలందరి ఆశీర్వాదంతో కేటీఆర్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.లక్ష్యంతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని వదిలి,రాష్ట్ర రాజకీయాల్లో అడుగు వేసి ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేస్తున్నా గొప్ప నాయకుడు కేటీఆర్ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో :ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పి.ఎ.సి.ఎస్ చైర్మన్ వల్లపు రెడ్డి, పీఏ పల్లి మండల సర్పంచ్ గొర్ల సైదమ్మ, శ్రీనివాస్. పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ శిరసువాడ శ్రీను మాజీ మార్కెట్ డైరెక్టర్ గిరి సర్పంచులు, ఎంపీటీసీలు మండల బి.అర్.ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో చెన్నయ్య



**వేములపల్లి జూలై 24 ( మనం న్యూస్):** రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండల పరిధిలో పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో చెన్నయ్య తహసీల్దార్ వెంకటేశంతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల నియమావళిలో పేర్కొన్న32 అంశాలలో భాగంగా పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలించడం జరిగిందన్నారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ర్యాంపు సౌకర్యంతో పాటు మంచినీరు, డోర్స్, ఇంటర్నెట్ సదుపాయం వంటి వసతులు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ఐ మహేందర్ రెడ్డి, నిర్మలాదేవితదితరులు ఉన్నారు.

# నల్లగొండ నుండి మోత్కూరు కు వచ్చే నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి

**మోత్కూర్, జూలై 24 (మనం న్యూస్)::** నల్లగొండ నుండి మోత్కూరు కు వచ్చే నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నల్లగొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఆర్.ఎం. అందుబాటులో లేకపోవడంతో పి.ఏ. టూ ఆర్.ఎం.పాండయ్యకు వినతిపత్రాన్ని అందజేశార్ను అనంతరం నల్లగొండ డిపో మేనేజర్ కార్యాలయం లో మరో వినతిపత్రం అక్కడ సిబ్బందికి అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా నార్కట్ పల్లి డిపో నుండి మోత్కూరు కు నైట్ హాల్ట్ కొనసాగిన ఈ బస్సు అక్కడి డిపో అర్థంతరంగా ఎత్తి వేయడంలో మోత్కూరు నైట్ హాల్ట్ రాకుండా ఆర్టీసీ అధికారులు కుట్ర చేశారని ఆరోపించారు. ఈ బస్సు లేకపోవడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు, యువకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బస్సును కొనసాగించినట్లతే మోత్కూరు తో పాటు గుండాల అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం) నార్కట్ పల్లి మండల, ఆయాగ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు.రెండున్నర దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ బస్సును నల్లగొండ నుండి రాత్రి 8:00 ని..బయలు దేరే విధంగా నార్కట్ పల్లి కి 8:20 ని..చేరే విధంగా మోత్కూరు కు 9:30 ని..చేరుకునే విధంగా కొనసాగించాలని పి.ఏ.టూ ఆర్.ఎం.ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ఈ బస్సును కొనసాగించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారని శ్రీనివాస్ గౌడ్ విలేకరులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, దీక్షిత్ సోము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### – సమ్మెలో పాల్గొన్న బీఎస్పీ నాయకులు



**త్రిపురారం,జూలై 24 (మనం న్యూస్):** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లిడా. ఆర్. యస్. ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారంలి బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నేడు త్రిపురారం మండలంలో గత 19 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు పూర్తి మద్దతు తెలియజేయడం జరిగింది. అనంతరం వారిని ఉద్దేశించి %దీూ% సాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ లిఆదిమల్ల వెంకటేష్లి లిమాట్లాడుతూలి... తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ వర్కర్లు వారి ప్రాణానికి తెగించి గ్రామాలను శుభ్రపరుస్తున్నపటికీ కార్మికుల శ్రమను దోచుకుంటూ వారికి ఇవ్వాల్సిన కనీస వేతనాన్ని అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిని పర్మినెంట్ చేయకుండా వెట్టి చాకిరి చేయించడం సిగ్గు చేటని విమర్శించారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19,500/- రూపాయలను ఇవ్వాలని అకస్మాత్తుగా గ్రామపంచాయతీ కార్మికులు చనిపోతే వారికి ఆర్థిక భరోసా కింద వారి కుటుంబానికి సాయం అందించారు.

## మండల ఫాస్టర్ ఫిలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



**అడవిదేవులపల్లి, జులై 24 (మనం న్యూస్ ) :**
మండల పరిధిలో ని కొత్తన ది కొండ గ్రామంలో జాయిస్ ఇవా జులికల్ చర్చి లో సోమవారం అడవిదేవులపల్లి మండల పాస్టర్ ఫిలోషిప్ నూతన కమిటీ ని ఎన్నుకొన్నారు. ఈ కమిటీ కి గౌరవ అధ్యక్షులు గా . అబ్రహం, అధ్యక్షులు గా హర్యానాయక్, ఉపాధ్యక్షు లు గా ఎలిమ్, కార్యదర్శి గా బి. కోరినేలు, జాయింట్ సెక్రటరీ గా కే. పౌల్, కన్వీనర్ గా పి. రాజు, కోశాధికారి గా ఎ. మార్క్ రాజా, సలహాదారులు గా బి. బౌసింగ్ నాయక్, లూకా నాయక్, బాలునాయక్ లను ఎన్నుకొన్నారు.

## బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం :ఎమ్మెల్యే భాస్కర్‌రావు



**అడవిదేవులపల్లి /దామరచర్ల :జులై 24 (మనం న్యూస్ ) :**
గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ని కే సాధ్యం అని మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు.దామరచర్ల మండలం వాడపల్లి గ్రామములో %ణవీఖీ% (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ట్రస్ట్) కింద గాంధీ నగర్ ఆవాసం నందు 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న కమ్యూనిటి హాల్ నిర్మాణానికి మరియు వాడపల్లి నందు 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న స్త్రీ శక్తి భవనానికి సోమవారం శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ప్రజాప్రతినిధులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల విషయములో రాష్ట్ర ప్రభుత్వం %ఖజ=% గారు కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. వాడపల్లి గ్రామములో ఇక ఏమైనా పనులు పెండింగ్ లో ఉంటె సత్వరమే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు, అందుకు కావాల్సిన ప్రతిపాదనలు తయారు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమములో మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం (బుచ్చయ్య) సంపత్, వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, సర్పంచ్ కుందూటి మాధవి సిద్దయ్య, %వీణ%. యూసఫ్, కామేపల్లి అనంతలక్ష్మి, చిట్టిపోలు సైదయ్య, బాల సత్యనారాయణ, వట్టేపు ఆశీర్వాదం, బుజ్జి బాబు, బుల్లెట్ ఆనంద్, శ్రీనివాస్, ఏడుకొండలు, జానయ్య, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా అనాధ వృద్దులకు అన్నదానం



**ఆత్మకూరు(ఎం), జూలై 24 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు, యువకుల మార్గదర్శి, హైదరాబాద్ అభివృద్ధి ప్రదాత కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా యాదగిరి గుట్టలో సహృదయ వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల టిఆర్ఎస్వి అధ్యక్షులు చుంచు నాగరాజు, మహ్మద్ అహ్మద్, రేగు మోహన్, పంజాల రాజు, మహ్మద్ యూనుస్ సహృదయ టీం చోటు, యకుబ్బి, షబ్బీర్ పాల్గొన్నారు.

## 19 రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె



**ఆత్మకూరు(ఎం), జూలై 24(మనం న్యూస్):** గ్రామపంచాయతీ వర్కర్లు వారి డిమాండ్ల సాధన కోసం 19రోజులుగా సమ్మె చేయడం జరుగుతుంది. సమ్మెలో భాగంగా సోమవారంరోజు అర్ధ నగ్న ప్రదర్శనలతో ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కూరెళ్ళ కిష్టయ్య, గౌరవ అధ్యక్షుడు పెండెం సత్యపాల్, కోశాధికారి సూదగాని రమేష్, వర్కర్లు తాళ్లపల్లి నరసింహ, గడ్డం ఐలయ్య, బుష్పాక ఉప్పలయ్య, కోల మల్లయ్య, కల్వాల లక్ష్మయ్య, వస్తుప్పుల పాపయ్య, యాదయ్య, ముత్తయ్య, రామచంద్రు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న పాషవిక దాడులను ఆపాలి



**భువనగిరి, జూలై 24 (మనం న్యూస్):**
ఆలేరు నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ మరియు తెలంగాణ క్రిస్టియన్ సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం మణిపూర్ రాష్టంలో క్రైస్తవులపై మరియు మహిళలపై జరుగుతున్న పాశవిక దాడులను ఆపాలని ప్రజాస్వామ్యంను కాపాడాలని కోరుతూ ఆలేరు పట్టణంలో వాగు నుండి తహశీల్దారు కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించి తహశీల్దారుకు, జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావుకు దాడులకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చెయ్యాలని కోరుతూ ఆలేరు నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు .రెవ.ఇస్సాక్ మందుల, ఉపాధ్యక్షులు.జె. పిటర్ బాబు, కార్యదర్శి.జే.జాన్, కోషాధికారి చిలుక సుధాకర్ రావు, క్రిస్టియన్ సేవాసమితి అధ్యక్షులు బ్రదర్ పాల్ రెడ్డి, కే.ప్రభుదాసు, క్రిస్టపర్, పి.సుదాకర్, పీ.సత్యం, జాన్ క్రిస్టొఫర్, ఏలీయా, ఉదయ్ భాస్కర్, జోసఫ్, జొబ్ మొదలైన 150 మంది పాస్టర్స్ మరియు పాస్టరమ్మలు పాల్గొని మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రంలో సంఘీభావం తెలుపడానికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బండ్రుశోబా, నీలం పద్మ ,కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎం డి ఎజాజ్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి స్టాన్లీ, సి పి ఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్ లు హాజరై మహి ళలపై దాడులను తీవ్రంగా ఖండించి మనువాద విషసంస్కృతిని భారత దేశం నుండి తరిమివేసి భారతమాతను కాపాడాలన్నారు. బాధితులకు న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.

## పంచాయతీ కార్మికులకు అండగా కాంగ్రెస్ యువ నాయకులు చల్ల తేజ



**మిర్యాలగూడ జులై 24 (మనం న్యూస్) :** సమస్యల సాధన కోసం నిరాహార దీక్షలు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చల్ల తేజ అండగా నిలిచారు. సోమవారం మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో నిరాహార దీక్షలు చేపడుతున్న పంచాయతీ కార్మికులకు చల్ల తేజ బృందం సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా కార్మికులకు చల్ల తేజ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ ముఖ్యమంత్రి బీరన్ సింగ్ వెంటనే రాజీనామా చేయాలి

## – కేంద్ర బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ నిర్లక్ష్య వైఖరి విడాలి...

**వలిగొండ, జూలై 24 (మనం న్యూస్) :** మణిపూర్ రాష్ట్రంలో గత రెండు నెలలుగా జరుగుతున్న హింస మహిళలపై దాడులు, హత్యల నివారణలో పూర్తిగా వైఫల్యం చెందిన మణిపూర్ రాష్ట్ర బిజెపి ముఖ్యమంత్రి బీరన్ సింగ్ వెంటనే రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఏమాత్రం పట్టించుకోకుండా అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం లు మాట్లాడుతూ రెండు నెలలుగా మణిపూర్ రాష్ట్రం హింసతో అట్టుడికి పోతుంటే అక్కడి బిజెపి నేతృత్వంలో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి బీరన్ సింగ్ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ లు నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించడంతో సుప్రీంకోర్టు జోక్యం చేసుకునే స్థాయికి వచ్చిందన్నారు. బిజెపి అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో దళితులపై గిరిజనులపై పెద్ద ఎత్తున దాడులు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ తమకు ఏమి పట్టనట్టుగా దాడులు చేసే వారికి అండగా ఉంటున్న దుర్మార్గమైన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయని అన్నారు. రెండు నెలలుగా అనేకమంది మహిళలపై దాడులు అత్యాచారాలు, హింస జరుగుతున్న విషయంలో నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బిజెపి నాయకులు బీరన్ సింగ్ వెంటనే రాజీనామా చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నిర్లక్ష్యాన్ని వెంటనే వీడాలని, హత్యలను దాడులను ప్రేరేపించే చర్యలను మానుకోవాలని అక్కడ జరుగుతున్న సంఘటనలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలను మానవ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కందడి సత్తిరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు పల్సం స్వామి, రాధారపు మల్లేశం, దండెం నర్సిరెడ్డి, వేముల లక్ష్మయ్య, చేగురి నగేష్,కందగట్ల సాయిరెడ్డి, సల్ల ఐలయ్య, దయ్యాల మల్లేశం, ఎడవల్లి ఎల్లమయ్య, తాళ్ల సత్యం పెద్దగోని భీమరాజు, బుగ్గ మల్లేశం, వేముల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాలలో ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చిట్యాల, జులై 24(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి కి శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ రాష్ట్రానికి అనేక పరిశ్రమలను తీసుకువస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారని వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా క్షేత్రంలో ఎన్నో పదోన్నతులు పొందుతూ సమాజానికి సేవలు చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మే0డే సైదులు , గుండెబోయిన సైదులు , పాటి మాధవరెడ్డి , పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య , జిట్టా చంద్రకాంత్ , కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, నాయకులు జగిని బిక్షం రెడ్డి, జిట్టా బొందయ్య , సిల్వేరు శేఖర్, పందిరి రమేష్, దాసరి నరసింహ, చిత్రం గంటి ప్రవీణ్, కుక్కల మోహన్, రుద్రవరం యాదయ్య, జయ్యారపు శివ, ఎండి శుకుర్ , శీల సత్యనారాయణ ,ఎండి ముబిన్, ఆవుల ఆనంద్ , సంసింగ్ , జోగు శ్రీకాంత్, సాగర్ల గోవర్ధన్ , మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన డిపిఓ..



**వేములపల్లి జూలై 24 ( మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ పర్యవేక్షణ్ 2023లో భాగంగా సోమవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన కోసం ముందస్తుగా కేంద్ర ప్రభుత్వ బృందాలు పరిశీలన చేస్తాయన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక అయ్యేందుకు పేర్కొన్న పలు అంశాలను బట్టి ఆ గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా స్వచ్ఛ పర్యవేక్షన్ గ్రామీ 2023 అవార్డులను అందజేస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మజ్జిగపు పద్మ, డి ఎల్ పి ఓ ప్రతాప్ నాయక్, ఎంపీ ఓ సంగీత, ఈసీ మీ రాజుద్దీన్, కార్యదర్శి దివ్య,టి ఏ కళ తదితరులు ఉన్నారు.

# చండూరులో కేసీఆర్ ఫ్లెక్సీకి మైనార్టీల పాలాభిషేకం



**చండూరు, జూలై 24 ( మనం న్యూస్) :** సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకుసాగుతున్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలోని పేద మైనార్టీలకు రూ.లక్ష సాయం ఇవ్వాలని, వెంటనే అమలు చేయాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని పూర్తి సబ్సిడీతో అందచేయాలనే సీఎం నిర్ణయం పట్ల మైనార్టీలు రుణపడి ఉంటారని మైనారిటీ టౌన్ అధ్యక్షులు లతీఫ్ పాషా అన్నారు. అదేవిధంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ శేఖర్, టౌన్ పార్టీ అధ్యక్షులు భూతరాజు దశరథ, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ముజాహిద్, సయ్యద్ వహీద్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అహ్మద్ గారు, యూనస్, అబ్దుల్, అలీమ్, సాజిద్, గౌస్ పాషా, అజీమ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## –హాజరైన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం.సి.కోటిరెడ్డి

**నాగార్జునసాగర్ జులై 24 మనం న్యూస్** :నంది కొండ మున్సిపాలిటీ లోని విజయ్ విహార్ అతిథి గృహంనందు తెలంగాణ రాష్ట్ర ఐటి,మున్సిపల్ శాఖ మంత్రి బి.ఆర్.యస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఆధ్వర్య%శీ%లో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,నేతలు, నాయకులు సమక్షంలో కేటీఆర్ జన్మదిన,వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల యం.పి.పి చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, తిరుమలగిరి (సాగర్ ) మండల యం.పి.పి భగవాన్ నాయక్,అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, నంది కొండ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్స్ రమేష్ జీ, నిమ్మల ఇందిర,రమవత్ మంగ్త నాయక్,ఆదాసు విక్రమ్,రమవత్ మోహన్ నాయక్,తిరుమలగిరి,గుర్రం పోడు మండలల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్స్ శాగం రాఘవ రెడ్డి,బలుగురి నాగేష్,బి.ఆర్.యస్ పార్టీ నాయకులు,యువకులు,సి.కె యూత్,అంబేద్కర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపిఎల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**చిట్యాల, జులై 24(మనం న్యూస్):** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ పరిధిలోని ఎం పి ఎల్ ఫ్యాక్టరీ యాజమాన్యం స్థానిక కూలీలకు ద్రోహం తలపెట్టి బయటి కూలీలను తీసుకురావడంతో రోజువారీ పనిచేసే కూలీలు ఫ్యాక్టరీ లోపలికి వెల్తుంటే గెంటేయించడం చట్టరీత్యా నేరం. సదరు యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకుని స్థానిక కూలీలకు పని భద్రత కల్పించాలని, లేనిచో కూలీల పోరాటాన్ని నిరంతరంగా సాగిస్తామని" ప్రజా పోరాట సంఘం (పీఆర్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి తెలిపారు. ఎం పి ఎల్ యాజమాన్యంతో మాట్లాడడానికి ప్రయత్నిస్తే స్పందించలేదు. కూలీలు గేటుకు అడ్డంగా కూర్చుని ధర్నాచేశారు. దీనిపై హుటాహుటిన అక్కడకు చేరిన ఆర్ఐ కి మెమోరాండం అందజేశారు.రేపు కూడా ఇదే కొనసాగితే ఫ్యాక్టరీ పనులను సాగనివ్వమని నూనె వెంకట్ స్వామి చెప్పారు. ఇందులో కూలీలు పాల్గొన్నారు. కూలీలతో పాటు పీఆర్పీఎస్ నాయకులు ఉయ్యాల లింగ స్వామి గౌడ్, సంద్ర నగేశ్ ముదిరాజ్, చిట్టిమళ్ళ శ్రవణ్ కుమార్, నాగిళ్ళ యాదయ్య, గుంటోజు నవీన్ చారి, పబ్బు చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు జులై 24 (మనం న్యూస్) :**మండల పరిధిలోని రావిగూడెం గ్రామానికి చెందిన బొల్లు హర్షిత్ గత వారం రోజుల క్రితం పురుగుల మందు తాగి మృతి చెందాడు విషయం తెలుసుకున్న గుత్తా అమిత్ రెడ్డి సోమవారం రోజున మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం 10000 వేల రూపాయలు అందజేశాడు ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన పందుల మల్లేష్ బెరి కృష్ణయ్య తేజ వార్డు మెంబర్ రెడ్డి మల్ల రామ్ శంకర్ రామచంద్రం లింగమ్మ శిరిగమల్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు